క్లుప్తంగా

ఉపాధ్యాయుల బడిబాట



ప్రచారంలో ఎంఈవో, ఉపాధ్యాయులు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం కిషన్‌దాస్‌పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం ముందస్తు బడిబాట నిర్వహించారు. ఎంఈవో కృష్ణహరి పాల్గొని ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించారు. ఆంగ్ల విద్యను పూర్తి సౌకర్యాలతో ఉచితంగా అందిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్య, రుచికర భోజనం, జవాబుదారీతనంతో కూడిన ఉపాధ్యాయులు ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు నరేశ్, ప్రశాంత్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ కవిత పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బుధవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా గుండె వైద్య శిబిరం నిర్వహించారు. 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు చేశారు. డాక్టర్ లోకేశ్, మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, ముదిరాజు సంఘం అధ్యక్షుడు చొప్పరి శ్రీనివాస్, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, శ్రీకాంత్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



రమేశ్



అంజయ్య

చందుర్తి/వేములవాడరూరల్: చందుర్తి ఎస్సైగా జిల్లెల రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పని చేసిన అంజయ్య వేములవాడ రూరల్ పోలీసుస్టేషన్ ఎస్సైగా బదిలీ కాగా, ఆయన స్థానంలో వేములవాడ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న రమేశ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. అలాగే వేములవాడ రూరల్ ఎస్సైగా బొమ్మనవేని అంజయ్య బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన మారుతి గత నెల 31న ఉద్యోగ విరమణ పొందారు.

మురుగు కాలువ శుభ్రం



మురుగుకాలువను శుభ్రం చేస్తున్న కార్మికుడు

సాక్షి ఎఫెక్ట్..

గంభీరావుపేట: గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధి మూడోవార్డు పోలీస్‌స్టేషన్ పక్క వీధిలో మురుగుకాలువ చెత్తచెదారంతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దోమల బెడద ఎక్కువైందని 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. బుధవారం పారిశుధ్య కార్మికులచే మురుగు కాలువ శుభ్రం చేయించారు.

పర్యావరణ దినోత్సవం



పర్యావరణ దినోత్సవంలో డాక్టర్లు తదితరులు

వేములవాడఅర్బన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిరిసిల్ల, ఫాగ్సి కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం నందికమాన్ వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫాగ్సి ప్రెసిడెంట్ డాక్టర్ పద్మలత మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని, పేపర్ బ్యాగులు మాత్రమే వాడాలన్నారు. డాక్టర్ కందేపి రాణిప్రసాద్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటానికి మొక్కలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. డాక్టర్ స్రవంతి, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న సీఐ, అధికారులు

వేములవాడ: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని టౌన్ సీఐ వీరప్రసాద్ హెచ్చరించారు. వేములవాడ పట్టణంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను బుధవారం టాస్క్‌ఫోర్స్ టీంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీలర్లందరూ నాణ్యమైన విత్తనాలు అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఏవోలు దుర్గారాజు, సాయికిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కొచెత్త బస్టాండు!



సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండు చెత్త బస్టాండుగా మారింది. పట్టణంలోని చెత్తనంతా అక్కడికి తెచ్చి మున్సిపల్ డంపు యార్డులా అక్కడే పడేస్తున్నారు. ఇలా చెట్లను, వాటికొమ్మలను ట్రాక్టర్‌లో తెచ్చి బస్టాండు ఆవరణలో వేస్తున్నారు. సిరిసిల్ల పాత బస్టాండులో వాహనాల పార్కింగ్‌కు స్థలం లేక రద్దీగా ఉంటుంది. అదే కొత్త బస్టాండు జనం, వాహనాలు లేక ఖాళీగా ఉంటుంది. ఆర్టీసీ డిపో ముందు ఖాళీగా ఉన్న స్థలంలో చెత్తను పోస్తున్నా.. మున్సిపల్, ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదు. పేదవర్గాలు, కార్మికులు అధికంగా ఉండే కార్మిక వాడలకు వెళ్లే దారిలో, జనవాసాల మధ్య దుర్గంధం వ్యాపించేలా చెత్త, కోళ్ల వ్యర్థాలను పోస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త బస్టాండును శుద్ధి చేసి స్వచ్ఛ సిరిసిల్ల పేరును నిలబెటాల్సిన అవసరం ఉంది.



గంభీరావుపేట: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ, మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల సముదాయంలో ఉన్న ఇరిగేషన్ భవనం శిథిలావస్థకు చేరింది. పెచ్చులూడి కూలిపోతోంది. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉండడంతో ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. నిరుపయోగంగా ఉండి, కూలిపోతున్న భవనానికి మరమ్మతులు చేయడమో.. లేక కూల్చివేయడమో చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
నర్సింగ్, ఇరిగేషన్ డీఈ 94901 70079

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి



మీనాక్షి నటరాజన్‌తో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతలు

సిరిసిల్లటౌన్: ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ నేతలు ముందుండాలని కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఉమ్మడి జిల్లా నేతలకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీపీసీసీ అబ్జ ర్వర్లతో సమావేశం నిర్వహించారు. టీపీసీసీ పరిశీలకులు అజ్మతుల్లా హుస్సేని, సంగీతం శ్రీనివాస్, చైతు కృష్ణారెడ్డి, నమిల్ల శ్రీనివాస్, వైద్యుల అంజన్‌కుమార్, అవేజ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి సన్మానం

తంగళ్లపల్లి: మండలంలోని ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం సిరిసిల్ల సింగిల్ విండో డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ సన్మానించారు. నూతన అధ్యక్షుడు దేవుని నర్సయ్యతో పాటు సభ్యులను అభినందించారు. సంఘం మాజీ అధ్యక్షుడు దేవయ్య, బీఆర్‌ఎస్ నాయకుడు నీరటి బాబు, నాయకులు దేవుని రమేశ్, ప్రశాంత్, పొన్నం శంకర్, శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకటేశ్వర్లు

వీర్నపల్లి/ముస్తాబాద్/ఇల్లంతకుంట/తంగళ్లపల్లి/కోనరావుపేట: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. వీర్నపల్లి మండలం కంచర్ల, గర్జనపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను బుధవారం పరిశీలించారు. కంచర్లలో తహసీల్దార్ ముక్తార్‌పాషా, గర్జనపల్లిలో డిప్యూటీ తహసీల్దార్ రజిత ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. భూ భారతిలో వస్తున్న దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ముస్తాబాద్ తహసీల్దార్ సురేశ్ అన్నారు. మండలంలోని నామాపూర్, తుర్కపల్లి గ్రామాల్లో సదస్సులు బుధవారం నిర్వహించారు. నాయబ్ తహసీల్దార్ అపర్ణ, ఆర్‌ఐలు సుమలత, రఘు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలం తిప్పాపురం, జవారిపేటలో సదస్సులు నిర్వహించగా, తహసీల్దార్ ఎంఏ ఫరూక్, డీటీ సత్యనారాయణ పాల్గొన్నారు. తంగళ్లపల్లి మండల పరిధిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు బుధవారంతో రెండోరోజుకు చేరుకున్నాయని తహసీల్దార్ జయంత్ కుమార్ తెలిపారు. చీర్లవంచలో 11, వేణుగోపాలపూర్‌లో 4 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కోనరావుపేట మండలం వట్టిమల్ల, మర్తనపేటలో 71 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు.

దోపిడీ కేసులో ఇద్దరి రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న టౌన్ సీఐ వీరప్రసాద్

వేములవాడ: వేములవాడలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ వీరప్రసాద్ బుధవారం తెలిపారు. బోదాసు అశోక్, బొమ్మిడి గణేశ్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి నుంచి 9 గ్రాముల బంగారం, ఒక గ్యారంటీ చైన్, ఒక కత్తి, ఆటో, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాలు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం ఇనాయత్‌నగర్‌కు చెందిన బడావత్ తిమ్మి అనే మహిళ ఈనెల 1వ తేదీ రాత్రి రాజన్న దర్శనానికి వేములవాడకు వచ్చింది. తిప్పాపూర్ బస్టాండ్ ఆటోస్టాండ్ వద్ద ఒక వ్యక్తి నిలబడి ఆమెను మీ బంధువులు గుడి వద్ద ఉన్నారని తనకు తెలుసనని వారి వద్దకు తీసుకెళ్తానని నమ్మించి తన ఆటోలో ఎక్కించుకున్నాడు. చెక్కపల్లిరోడ్డులో గల పెద్దమ్మటెంపుల్ ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి 3 గ్రాముల పుస్తెలు, 4 గ్రా. చెవికమ్మలు, 2 గ్రాముల మాటీలు, ఒక గ్యారంటీ చైన్, రూ.3వేల నగదు దోచుకెళ్లాడు. ఈనెల 3న బాధితురాలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడు అయిన బోదాసు అశోక్‌ను, అతని స్నేహితుడు బొమ్మిడి గణేశ్‌లను అదుపులోకి తీసుకొని 3 గ్రాముల బంగారు పుస్తెలు, 4 గ్రాముల చెవికమ్మలు, 2 గ్రాముల మాటీలు, ఒక రోల్డ్ గోల్డ్ చైన్, ఒక కత్తి, రెండు సెల్‌ఫోన్లు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిని రిమాండ్‌కు తరలించారు. 24 గంటల్లో నిందితులను పట్టుకున్న సీఐ వీరప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ లత, కానిస్టేబుళ్లు గోపాల్, నయీముద్దీన్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

విద్యుత్ సమస్యలకు సత్వర పరిష్కారం



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

కోనరావుపేట: వేములవాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. వినియోగదారుల సమస్యలపై 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని, వర్షాకాలంలో విద్యుత్ సమస్యలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చామని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్పీడీసీఎల్ టెక్నికల్ సభ్యుడు సలంద్ర రామకృష్ణ, ఫైనాన్స్ సభ్యుడు లకావత్ కిషన్, సీజీఆర్‌ఎఫ్ ఫోర్త్ మెంబర్ మర్రిపల్లి రాజాగౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఏడీ శ్రీధర్, ఏఈ దివ్య, లైన్‌ఇన్‌స్పెక్టర్ వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదల పాలిట వరం



మాట్లాడుతున్న తిరుపతి

గంభీరావుపేట: పేద, మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి అన్నారు. మండల వ్యాప్తంగా 40 మందికి మంజూరైన రూ.11లక్షల 65వేల విలువైన చెక్కులను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, నాయకులు వంగ రాఘవేందర్‌రెడ్డి, అక్కపల్లి బాలయ్య, మల్యాల రాజవీర్, జంగ కాశీరాములు, నుస్రత్, అజాం, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

సిఫారస్ మేరకు ఎరువులు వాడాలి



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

తంగళ్లపల్లి: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల ఆధ్వర్యంలో బుధవారం జిల్లెల్ల గ్రామంలో రైతుల ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, రైతులు పంటలకు సిఫారస్ మేరకు మోతాదులోనే యూరియా వినియోగించాల్లన్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు డా.సీహెచ్.రమేష్, డా.హిందూజ, డా.శృతి, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, నేరెళ్ల విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, మండల వ్యవసాయాధికారి సంజీవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు గౌతమి, లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించాలి

చందుర్తి: పంటల సాగులో రైతులు రసాయన ఎరువులు తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచుకోవాలని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డా.సతీశ్, డా.సంపత్‌కుమార్ కోరారు. మండలంలోని బండపల్లి రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో మాట్లాడారు. పంట మార్పిడితో ఆశించిన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఏడీఏ రామరావు మాట్లాడుతూ, సాగులో శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను పాటించాలన్నారు. రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఏనుగు లచ్చిరెడ్డి, కరీం, లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ వెంకటరమణ, వ్యవసాయాధికారి అనూష, ఏఈవోలు రమ్య, శిరీషా, శారద, ప్రవీణ్, యోగేశ్వర్, మాజీ సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ ముస్కు పద్మ పాల్గొన్నారు.

మాంసం వ్యాపారులు నిబంధనలు పాటించాలి



తనిఖీ చేస్తున్న వెటర్నరీ డాక్టర్ నిఖిల, సిబ్బంది

ముస్తాబాద్: ముస్తాబాద్ పట్టణంలో మటన్ మార్కెట్‌లో పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి నిఖిల బుధవారం తనిఖీలు చేపట్టారు. ముస్తాబాద్‌లో కుళ్లిన మాంసం విక్రయిస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు వినియోగదారులు ఫిర్యాదు చేయగా, ఈమేరకు విచారణ చేపట్టామని ఆమె తెలిపారు. మాంసం విక్రయాలను నిబంధనల మేరకు చేపట్టాలని స్పష్టం చేశారు. రోజూ వధించే జీవాలకు తప్పనిసరిగా స్టాంపింగ్ వేయించాలన్నారు. అనుమతులు పొందిన జీవాలనే అమ్ముతున్నారా లేదా అని తనిఖీలు కూడా చేస్తామన్నారు. ప్రజల నుంచి ధర తీసుకున్నప్పుడు ఆరోగ్యకరమైన మాంసాన్ని కూడా ఇవ్వాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందన్నారు. నోటీసులు ఇచ్చినా ఎవరూ స్టాంపింగ్‌కు రావడం లేదని, మరోసారి ఇలా చేస్తే కలెక్టర్‌కు నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. పంచాయతీ, పశువైద్యశాల సిబ్బంది ఉన్నారు.

కొత్తపల్లి రోడ్డు కోసం ఎమ్మెల్సీకి వినతి

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మూడు జిల్లాలను కలిపే మూడు కిలోమీటర్ల రోడ్డును డబుల్‌రోడ్డుగా మార్చడానికి సహకరించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గొటే గణేశ్ కోరారు. బుధవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించారు. అతి కొద్ది దూరంతో మూడు జిల్లాలను కలిపే రోడ్డు గురించి శాసనమండలిలో చర్చించి నిధులు మంజూరయ్యేలా చూడాలని కోరారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



కరపత్రం ఆవిష్కరిస్తున్న విద్యాసాగర్ తదితరులు

సిరిసిల్లటౌన్: మానేరు సమీపంలో వెలసిన సిరిసిల్ల అయ్యప్ప ఆలయంలో నూతనంగా శ్రీ అనంతలక్ష్మీ వీరవెంకటసత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ రాచ విద్యాసాగర్‌స్వామి తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి బుధవారం కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 5,6వ తేదీల్లో మయూరగిరీ పీఠాధిపతులు నమిలికొండ రమణాచార్యస్వామి చేతుల మీదుగా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. శుక్రవారం ప్రతిష్ఠాపన ఉత్సవం అనంతరం నిర్వహించే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో దంపతులు రూ.1,016 చెల్లించి పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి గడ్డం భగవాన్, ధర్మకర్త ప్రయాకర్‌రావు, మధుసూదన్, సుంకపెల్లి మధు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



కొదురుపాకలో భూమిపూజ చేస్తున్న నాయకులు

తంగళ్లపల్లి/కోనరావుపేట/బోయినపల్లి/ముస్తాబాద్/వీర్నపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో ప్రతీ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందని కాంగ్రెస్ పార్టీ తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. బుధవారం మండలంలోని తంగళ్లపల్లి, దేశాయిపల్లె, బద్దెనపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ తో కలిసి భూమిపూజ చేశారు. కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్‌లో మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా పనులు ప్రారంభించారు. బోయినపల్లి మండలం కొదురుపాకలో ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. నాగుల వంశీ తదితరులు ఉన్నారు. ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి, చీకోడు గ్రామాల్లో మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి ఇళ్ల పనులను ప్రారంభించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, ఎంపీడీవో బీరయ్య పాల్గొన్నారు. వీర్నపల్లి మండలం శాంతినగర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ నిర్వహించారు. తహసీల్దార్ ముక్తార్‌పాషా, ఎంపీడీవో వాజిద్, ఎస్సై ఎల్లాగౌడ్, స్పెషల్ ఆఫీసర్ రామదాసు తదితరులు పాల్గొన్నారు.

ఒకేసారి మూడు నెలల రేషన్ షురూ

తంగళ్లపల్లి: కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రేషన్ షాపుల ద్వారా ఒకేసారి మూడునెలల బియ్యం పంపిణీ బుధవారం తంగళ్లపల్లిలో ప్రారంభమయ్యింది. రేషన్ షాపుల వద్ద కార్డుదారులు బారులుతీరి సన్నబియ్యం తీసుకెళ్లారు. సమాచారం తెలియని కొందరు లబ్ధిదారులు అయోమయానికి గురవుతుండగా, రానున్న వర్షకాలం దృష్ట్యా ముందస్తుగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు డీలర్లు వారికి వివరించి బియ్యం అందజేస్తున్నారు. కాగా పలు గ్రామాల్లో రేషన్ దుకాణాల్లోకి బియ్యం ఇంకా చేరలేదని తెలుస్తోంది.

రైతులకు బోనస్ చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

సిరిసిల్లటౌన్/ముస్తాబాద్/గంభీరావుపేట/చందుర్తి: సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ కోరారు. బుధవారం తహసీల్దార్ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. శ్రీనివాస్, నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు. ముస్తాబాద్ మండలంలో పార్టీ అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మీస సంజీవ్, మెంగని మహేందర్, బాధ నరేశ్, తిరుపతి, ఎదునూరి గోపి, చిగురు వెంకన్న, దీటి సత్తయ్య, రఘు, ఎల్లం, శేఖర్, రమేశ్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు. గంభీరావుపేటలో బీజేపీ నాయకులు తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు కోడె రమేశ్, నాయకులు గంట అశోక్, మల్లేశంయాదవ్, విగ్నేశ్‌గౌడ్, సత్యనారాయణ, నాగరాజుగౌడ్, దేవేందర్‌యాదవ్, శ్రీధర్‌గౌడ్, ప్రశాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు. చందుర్తి మండల అధ్యక్షుడు మోకిలే విజేందర్, పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. చిలుముల హనుమయ్య, చింతకుంట గంగాధర్, మర్రి మల్లేశం, సిరికొండ తిరుపతి, మర్రి రాజు, బోరిగాయి తిరుపతి, తిప్పని భూమరాజ్యం, మర్రి లక్ష్మయ్య, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి పూర్తి చేయాలి

బోయినపల్లి: మండల కేంద్రం నుంచి వేములవాడ వెళ్లే దారిలో స్తంభంపల్లి అసంపూర్తిగా ఉన్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.



కందికట్కూర్‌లో బోనాలతో మహిళలు



కోనరావుపేట మండలం మంగళ్లపల్లిలో..

బోనాల జాతర

ఇల్లంతకుంట/కోనరావుపేట: ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. గ్రామంలోని అన్ని కులసంఘాల వారు ఎల్లమ్మతల్లికి బోనాలు సమర్పించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల డీఎస్పీ పి.చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తదితరులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కోనరావుపేట మండలంలోని మంగళ్లపల్లిలో గ్రామస్తులు పోచమ్మకు బోనాలు సమర్పించారు.



భూమాతకు నైవేద్యం

కోనరావుపేట: భూకంపాల నుంచి కాపాడాలని మండలంలోని కనగర్తి గ్రామస్తులు బుధవారం తమ ఇళ్లవద్ద చిన్నపాటి గుంత తవ్వి అందులో పసుపు, కుంకుమ వేసి, విస్తరిలో పోలెలు (భక్ష్యాలు)పెట్టి నైవేద్యం సమర్పించుకున్నారు.